10 కె రన్‌లో వినుకొండ విద్యార్థి ప్రతిభ

వినుకొండ(నూజెండ్ల): స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కలాశాలకు చెందిన విద్యార్థి షేక్ అబ్దుల్లా ఇండిపెండెన్స్ డే సందర్భంగా నిర్వహించిన 10 కె రన్‌లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించాడు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్డులో ఈనెల 13వ తేదీన నిర్వహించిన 10 కెరన్‌లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అయితే నిర్దేశిత లక్ష్యాన్ని 23 నిముషాలల్లో ఛేదించి బహుమతి అందుకున్నాడు. త్వరలో విశాఖ పట్టణంలో కిన్లే నాసా ఆధ్వర్యంలో జరిగే 21 కె రన్ పోటీలల్లో పాల్గొననున్నట్లు అబ్దుల్లా తెలిపాడు.

మహిళాభ్యున్నతికి నిదర్శనమే మహిళా మార్టు

- జిల్లా కేంద్రంలో తొలిసారిగా రూ.16 లక్షలతో మహిళా మార్టు ఏర్పాటు
- ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ శివశంకర్
- 180 మంది మహిళలకు కుట్టుమెషిన్లు పంపిణీ
- 11 మందికి గొర్రెల యూనిట్లు, 37 గేదెలు అందజేత



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో మహిళలు అంచలంచెలుగా ఎదుగుతున్నారనటానికి వైఎస్సార్ చేయూత మహిళా మార్టు ఒక ప్రతీకని కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో డ్వాక్రా మహిళలు తమకు ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల సహకారంతో జిల్లాలో తొలిసారిగా రూ.16 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చేయూత మహిళా మార్టును ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రకాష్‌నగర్ పదో వార్డులో అట్టహాసంగా మహిళా మార్టు ప్రారంభానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత, సున్నావడ్డీ, ఆసరా పథకాలతో మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వ సహకారంతో ప్రతి డ్వాక్రా గ్రూపు సీడీ గ్రూపు నుంచి ఏ గ్రూపునకు చేరిందన్నారు. ప్రతీ గ్రూపు రూ.20 లక్షలు రుణం తీసుకునే అవకాశం సీఎం జగన్ కల్పించారన్నారు. దీనికి సీఎం జగన్‌కు అందరూ ధన్యవాదాలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. అయితే జాగ్రత్తగా మార్టును నిర్వహించాలని మహిళలకు సూచించారు. వేరే వారికి రుణం ఇచ్చే స్థాయికి డ్వాక్రా మహిళలు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారిత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.26 వేల కోట్ల రుణమాఫీ అమలుతో డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు.

గతంలో చంద్రబాబు మహిళలకు ఇచ్చిన అన్నీ వాగ్దానాలను నెరవేర్చలేకపోయాడని విమర్శించారు. నియోజకవర్గంలో 2819 గ్రూపులకు రూ.500 కోట్ల రుణాలు బ్యాంకులు ఇవ్వటం సామాన్యమైన విషయం కాదన్నారు. చేయూత, ఆసరా ద్వారా రూ.105 కోట్లు ప్రభుత్వం అందజేసిందన్నారు. ఎనిమిది వేల మంది రూ.200లు చొప్పున రూ.16 లక్షలు సమకూర్చుకొని మార్టును ఏర్పాటు చేయటం అభినందించతగ్గ విషయమన్నారు. వ్యాపారం పారదర్శకతో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

నియోజకవర్గంలో 85 వేల మంది డ్వాక్రా మహిళలు ఉండగా కేవలం 8 వేల మందే పెట్టుబడి పెట్టారన్నారు. మిగతా వారుకూడా పెట్టుబడి పెడితే పట్టణంలో నాలుగువైపులా ఇటువంటి మార్టులు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఇవి ప్రజల ఆదరణ పొందుతాయనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈసందర్భంగా శ్రీనిధి కింద రొంపిచర్ల మండలంలోని 11 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.75 వేలు చొప్పున రూ.85 లక్షల విలువైన 11 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. నరసరావుపేట మండలంలోని లబ్ధిదారులకు 37 గేదెలను అందజేశారు.

అలాగే నియోజకవర్గంలోని 180 మంది డ్వాక్రా మహిళలకు జీవనోపాధి కింద ఒక్కొక్కటీ రూ.7,500లు విలువైన 180 కుట్టు మిషన్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీతో డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. శ్రీనిధి కింద మంజూరైన రుణానికి చెందిన నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. మార్టును సందర్శించారు. అనంతరం తమ ఆర్థికాభివృద్ధికి సహకారమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఎ పీడీ బాలూనాయక్, మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆషాబేగం ఖాజావలి, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ముతరాసు, గిరిజన, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఇయం.స్వామి, పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేతో విచారణ చేయాలి

బొల్లాపల్లి: ఇంటింటికీ తిరిగి ఓటర్ల సర్వే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఇన్‌చార్జి తహసీల్దార్ అన్నారు. బీఎల్‌ఓలకు ఓటర్ల సర్వేపై సోమవారం పలు సుచనలు చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 20లోగా ఓటరు సర్వే పూర్తి చేయాలని, ఈ సర్వేపై ఉన్నతాధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో కృషి సారించిందని తెలిపారు. సర్వేపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని చెప్పారు. ఓటర్ల సర్వేలో నిశితంగా పరిశీలించాలని, సున్నా డోర్ నెంబర్‌లో నమోదైన పేర్లు, ఒకే డోర్ నెంబర్‌పై 10 మంది కన్నా ఎక్కువ ఉంటే గుర్తించాలన్నారు. 80 ఏళ్లు పైబడిన వారి పేర్లు, మృతులు తదితర వివరాలను సంక్షిప్తంగా సర్వే చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సూచించారు.

విప్పర్లపల్లి 1వ వార్డు ఎన్నికల్లో ఇరువురు అభ్యర్థులు

రొంపిచర్ల: మండలంలోని విప్పర్లపల్లి గ్రామ పంచాయతీ 1వ వార్డు మెంబరుకు స్వీకరించిన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఇరువురు అభ్యర్థులు పోటీలో మిగిలారని ఎన్నికల అధికారి డి.సురేష్ సోమవారం తెలిపారు. వీరికి ఎన్నికల గుర్తులు కేటాయించామన్నారు. గాదె కొండారెడ్డికి ప్రెషర్ కుక్కర్, గాదె రాఘవరెడ్డికి గౌను గుర్తు కేటాయించామన్నారు. 1వ వార్డు మెంబరు కోసం నలుగురు నామినేషన్‌లు దాఖలచేయగా ఇరువురు ఉపసంహరించుకోవడంతో ఇరువురు అభ్యర్థులు పోటీలో నిలిచారు.

రామాలయంలో సహస్ర నామార్చనలు



నాదెండ్ల: గణపవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో శ్రీరాముని జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకే స్వామివారిని అలంకరించి సహస్ర నామార్చన, తులసీదళార్చన చేశారు. అనంతరం భక్తుల గో త్రనామాలతో పూజలు చేశారు. గణపవరం గీతా సమాజం వారిచే విష్ణు సహస్ర నామార్చన, లలిత సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం గ్రామానికి చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు, సుజాత దంపతులు, సాయంత్రం పొందూరు వెంకటేశ్వరరావు, శేషమ్మ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దేశభక్తి కల్గి ఉండాలి

శావల్యాపురం: స్వాత్రంత్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతి ఒక్కరిలో దేశభక్తి కలిగి ఉండాలని తహసీల్దారు షేక్ జాన్ సైదులు అన్నారు. జాతీయ నాయకుల వేషాధారణతో శ్రీరామా పబ్లిక్ స్కూలు విద్యార్థులచే శావల్యాపురంలో సెంటర్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థుల్లో దేశభక్తి కల్గియుండాలని తద్వారా స్వాత్రంత్య ఉద్యమంలో పోరాటాలు చేసిన జాతీయ నాయకులు సేవలను స్మరించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, పాఠశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ మోహన్‌చందు, సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, చిట్టేటి రవి, తూమాటి కబ్బారావు, చింతా విజయ్ కుమార్, కోట హరి బాబు, వీఆర్వో ఉప్పుటూరి చిన మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనం అదుపు తప్పి యువకుడికి గాయాలు

నాదెండ్ల: ద్విచక్రవాహనం అదుపుతప్పటంతో యువకుడికి గాయాలైన సంఘటన గుంటూరు-కర్నూలు రహదారిపై సాతులూరు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు, గుంటూరు వెంకటప్పయ్య కాలనీకి చెందిన షేక్ షబ్బీర్ తన ద్విచక్ర వాహనంతో గుంటూరు నుంచి నరసరావుపేట వైపు వెళ్తున్నాడు. సాతులూరు వద్దకు రాగానే స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపుతప్పింది. దీంతో క్రిందపడటంతో గాయాలపాలయ్యాడు. 108 సాయంతో క్షతగాత్రుడిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎన్నికైన వార్డు సభ్యులకు పత్రాలు



మంగమ్మకు ఎన్నిక పత్రాన్ని అందిస్తున్న ఆర్వో ఆంజనేయులు, నాయకులు

నాదెండ్ల: మూడు గ్రామాల్లో వార్డు ఉప ఎన్నికలు ఏకగ్రీవం కావటంతో సోమవారం ఆర్వో స్టేజ్1 అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందించారు. అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామం నాలుగో వార్డుకు నిండుజర్ల ఆంజనేయులు, ఎండుగుపాలెం ఐదో వార్డుకు నలబోతుల మంగమ్మ, ఇర్లపాడు ఆరో వార్డుకు మంద్రు కన్యామేరి ఏకగ్రీవమైనట్లు అధికారులు పత్రాలు అందించారు. కార్యక్రమంలో స్టేజ్1 అధికారులు ఆంజనేయులు, రామకృష్ణ, జానకీధరరావు పాల్గొన్నారు. ఎండుగుంపాలెంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, నాయకులు పర్వతనేని బ్రహ్మయ్య, మొక్కపాటి శ్రీనివాసరావు, దావల రత్నకుమార్, జి. శ్రీనివాసరావు, కందుల బుచ్చయ్య ఉన్నారు.

నేడు స్వాతంత్ర్య దినోత్సవం

నాదెండ్ల: మండలంలోని అన్ని సచివాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది హాజరుకావాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణకు మండలస్థాయి అధికారులు, సిబ్బంది హాజరుకావాలన్నారు.



చాపలమడుగు గోవర్ధన్ మాజీ ZPTC,మండల పార్టీ మాజీ అధ్యక్షులు,చిలకలూరిపేట	A.V.M. సుభాని పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు	సాతులూరి కోటేశ్వరరావు పల్నాడుజిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు,చిలకలూరిపేట	వేజర్ల కోటేశ్వరరావు మండల యువజన విభాగ అధ్యక్షులు, చిలకలూరిపేట	సయ్యద్ హిదాయితుల్లా పార్టీ సీనియర్ నాయకులు,చిలకలూరిపేట	కొండ్రగుంట.రామకృష్ణ ప్రముఖ న్యాయవాది	ఇమ్మడి జానకిపతి పార్టీ సీనియర్ నాయకులు, పురుషోత్తమపట్నం
కట్టా జవహార్ బాబు చిలకలూరిపేట	తియ్యగూర అంజిరెడ్డి మాజీ కౌన్సిలర్, పోలిరెడ్డిపాలెం	పాలూరి అంజిరెడ్డి రాష్ట్ర ఐ.టి. విభాగ నాయకులు, సాధ	నిడమానూరి హనుమంతరావు మాజీ కౌన్సిలర్,చిలకలూరిపేట	దారా అరుణ కుమారి మాజీ కౌన్సిలర్,చిలకలూరిపేట	షేక్ బాబా పక్రుద్దీన్ మాజీ కోఆప్షన్ మెంబర్,చిలకలూరిపేట	అత్తలూరి బాజీబేగం షరీఫ్ మాజీ కౌన్సిలర్, చిలకలూరిపేట
షేక్ కాలేషా మాజీ కౌన్సిలర్, చిలకలూరిపేట	కొండెబోయిన అంజనేయులు పార్టీ సీనియర్ నాయకులు,చిలకలూరిపేట	నల్లమోతు బాబు నాదెండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు	మన్నవ.నబీ మాణిక్యాలరావు మాజీ సర్పంచ్, గంగన్నపాలెం	వేములపల్లి రామచంద్రయ్య నాదెండ్ల గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్	పేర్ల శరత్ చంద్ పార్టీ యువ నాయకులు,చిలకలూరిపేట	గణేశుని లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ కుక్కపల్లివారిపాలెం
నార్నె హనుమంతరావు పార్టీ సీనియర్ నాయకులు, వేలూరు	వూట్ల సాంబశివరావు పార్టీ సీనియర్ నాయకులు, వేలూరు	ఈదర బ్రహ్మానందరావు పార్టీ సీనియర్ నాయకులు,వేలూరు	గొట్టిపాటి సుబ్బారావు పాల కేంద్రము మాజీ అధ్యక్షులు,వేలూరు	పోస్నంనేని బసవయ్య వైయస్ఆర్ సిపి నాయకులు, వేలూరు	పఠాన్ అక్బర్ వైయస్ఆర్ సిపి నాయకులు, వేలూరు	ఆరా సుభాని పార్టీ యువ నాయకులు, మద్దిరాల
ముద్దన రామయ్య పార్టీ సీనియర్ నాయకులు, జగ్గాపురం	జజ్జర రవి మాజీ సర్పంచ్, రాజపేట	తియ్యగూర ఈశ్వర్ రెడ్డి పట్టణ పేదల విభాగ అధ్యక్షులు,చిలకలూరిపేట	యాజిలి జోజిబాబు జిల్లా యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి	జంజనం వెంకటరావు పట్టణ బి.సి.సంఘ అధ్యక్షులు,చిలకలూరిపేట	చేపలమడుగు గోవిందరావు వైయస్ఆర్‌సిపి నాయకులు, కమ్మవారిపాలెం,	చాపలమడుగు. రంగారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, కమ్మవారిపాలెం
చాపలమడుగు రామకృష్ణ వైయస్ఆర్‌సిపి నాయకులు, కమ్మవారిపాలెం	చాపలమడుగు విజయరామారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, కమ్మవారిపాలెం	నీరుకొండ బసవయ్య వైయస్ఆర్‌సిపి నాయకులు,గోవిందపురం	తిమ్మిశెట్టి సాంబశివరావు పార్టీ సీనియర్ నాయకులు,కుక్కుడివారిపాలెం	కర్నాటి శివనాగరాజు వైయస్ఆర్‌సిపి నాయకులు, కుక్కుడివారిపాలెం	అంబటి శివ యువజన నాయకులు,మైదవోలు	బిక్కం శివరామయ్య యువజన నాయకులు, మైదవోలు
దేవభక్తుని బ్రహ్మం పార్టీ సీనియర్ నాయకులు, నాదెండ్ల	పాశం కోటేశ్వరరావు సీనియర్ నాయకులు,నాదెండ్ల	నల్లమోతు వెంకట నారాయణ సీనియర్ నాయకులు,నాదెండ్ల	నలమాల జీవరత్నం పార్టీ సీనియర్ నాయకులు,కాపూరు	జమ్ములమడక ఆదిబాబు పార్టీ సీనియర్ నాయకులు,మురికిపూడి	కొమ్మనబోయిన రాము S/o దేవయ్య మాజీ సర్పంచ్, మురికిపూడి	కొమ్మనబోయిన రాంబాబు పంచాయతీ వార్డు మెంబర్, మురికిపూడి
పఠాన్ సైదా గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు,పోతవరం	మార్బూరు షేక్ మస్తాన్ పార్టీ సీనియర్ నాయకులు, పోతవరం	అప్పాపురం షేక్ నాగూర్ గ్రామ పంచాయతీ 6వ వార్డు మెంబర్, పోతవరం	పత్తిపాటి వీరయ్య ప్రముఖ న్యాయవాది, చిలకలూరిపేట	దండా శ్రీరామమూర్తి వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, దండమూడి	షేక్ మస్తాన్ (జనరేటర్) గుర్రాలచావిడి, చిలకలూరిపేట	కొప్పుల రత్నకుమార్ యువజన నాయకులు, తిమ్మాపురం
దార్ల అనీల్ ఇందిరా రైస్ మర్చంట్, రష్ క్రిస్టియన్ పేట	షేక్ నాగుల్ మీరా (తలపాగా)సుగాలికాలనీ, చిలకలూరిపేట	షేక్ మీరావలి పార్టీ సీనియర్ నాయకులు,పసుమర్రు	షేక్ అమీనుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు,పసుమర్రు	షేక్ అమ్జాద్ యువజన నాయకులు, పసుమర్రు	బాణవతు జైత్యానాయక్ సీనియర్ నాయకులు,సుగాలికాలనీ	దావల సునీల్ కుమార్ యువజన విభాగం నాయకులు, జగ్గాపురం
షేక్ నాసర్ వలీ ఓల్డ్ గన్నీ యూత్ అధ్యక్షులు	షేక్ జిలానీ అడ్వకేట్ కళామందిర్ సెంటర్	షేక్ గౌస్ (ఆషా మెడికల్) పార్టీ సీనియర్ నాయకులు,చిలకలూరిపేట	పఠాన్ నజీర్ వైయస్ఆర్‌సిపి నాయకులు, చిలకలూరిపేట	రావూరి దాసు వైయస్ఆర్‌సిపి నాయకులు, తిమ్మాపురం	కొమ్మినేని కోటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులు,ఉన్నవ	షేక్ మౌలా పార్టీ సీనియర్ నాయకులు,బొప్పూడి
షేక్ రబ్బానీ పార్టీ యువ నాయకులు, బొప్పూడి	షేక్ రసూల్ పార్టీ సీనియర్ నాయకులు, బోయపాలెం	పెడవల్లి పుల్లారావు పార్టీ సీనియర్ నాయకులు,లింగంగుంట్ల	దొప్పలపూడి హరిబాబు పార్టీ యువజన నాయకులు, జగ్గాపురం	దడదాసుల శరత్ మండల పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు, నాదెండ్ల	గోపతోటి జాన్ జిల్లా యస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి,చిలకలూరిపేట	బద్దూరి రవీంద్రరెడ్డి వైయస్ఆర్‌సిపి నాయకులు, మానుకొండవారిపాలెం
షేక్ హమద్ పార్టీ యువజన విభాగ నాయకులు,చిలకలూరిపేట	సయ్యద్ జమీర్ పార్టీ యువజన విభాగ నాయకులు,చిలకలూరిపేట	చాపలమడుగు పాపారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, కమ్మవారిపాలెం	ఊటికొండ రమేష్ వైయస్ఆర్‌సిపి నాయకులు, పోలిరెడ్డిపాలెం	తూబాటి సాంబశివరావు వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	తూబాటి అప్పయ్య వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	దొప్పలపూడి అప్పారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం
కందుల హరీష్ వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	కందుల హనుమంతరావు వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	కందుల రఘూన్నివాసు వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	గుమ్మడి అప్పారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	మద్దుకూరి శ్రీనివాస్ వైయస్ఆర్‌సిపి నాయకులు, అప్పాపురం	మునిపాటి షేక్ సుభాని(యం.యస్.కె.) పంచాయితీ వైస్ ప్రెసిడెంట్, అప్పాపురం	మహంకాళి వెంకయ్య మాజీ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్, అప్పాపురం
చింతల చిన్న కళ్యాణ్ నెట్ సెంటర్, చిలకలూరిపేట	సింగు నరసింహారావు మాజీ పాలకేంద్రం అధ్యక్షులు, ఉన్నవ	గొగినేని శ్రీనివాసరావు మాజీ పాలకేంద్రం అధ్యక్షులు, ఉన్నవ	ఘంటా శ్రీనివాసరావు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	సామినేని రాఘవరావు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	సామినేని సుబ్బారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	చట్టు అక్కయ్య వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ
ఘంట రజని వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	దంటు చిన్నయేసోబు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	దంటు పెద్ద యేసోబు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	మద్దు విజయేంద్రరావు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	కొండ్రు ప్రసాద్ వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	ప్రత్తిపాటి వేణు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	రాజుపాలెం సత్తయ్య వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ
ఖరీదు రంగారావు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఉన్నవ	జెట్టి శ్రీను వైయస్ఆర్‌సిపి నాయకులు, కారుచోల	ఉప్పలపాటి వెంకటేశ్వర్లు వైయస్ఆర్‌సిపి నాయకులు, యడ్లపాడు	బండ్ల శ్రీను వైయస్ఆర్‌సిపి నాయకులు, యడ్లపాడు	బెంగాహూరి సత్యనారాయణసింగ్ వైయస్ఆర్‌సిపి నాయకులు, యడ్లపాడు	జల్లెడ గణేష్ (గని) పట్టణ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు,చిలకలూరిపేట	ఈవూరి సోంబాబు వైయస్ఆర్‌సిపి నాయకులు, ఈవూరివారి పాలెం

జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పన

చిలకలూరిపేట: జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పట్టణ పేదలకు సంబంధించి పసుమర్రు లేఅవుట్‌ను మున్సిపల్, రెవెన్యూ, పబ్లిక్ హెల్త్, విద్యుత్ అధికారులతో కలసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 తేదీన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అక్టోబర్ రెండో తేదీ నాటికి పసుమర్రు జగనన్న కాలనీలో 2వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించి ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాలనీకి సంబంధించి రూ. 32 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. ఇంకా అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. అధికారులు ఇక్కడి అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు అభివృద్ధి పనుల అంచనాలు రూపొందించాలని సూచించారు. కొత్తగా ఇళ్ల


పసుమర్రు లేఅవుట్‌లో అధికారులతో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

నిర్మాణం జరిగి కొందరు ఇక్కడ నివాసం ఉంటున్న నేపథ్యంలో ఎలాంటి దొంగతనాలకు అవకాశం లేకుండా గస్తీ పెంచాలని పోలీసు అధికారులకు ఫోన్‌చేసి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, తహసీల్దార్ జి.సుజాత, హౌసింగ్ డీఈఈ వెంకట్రావు, పబ్లిక్ హెల్త్ డీఈఈ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో విద్యార్థులతో మానవహారం

చిలకలూరిపేట: ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల వలన మనం స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షుడు కాపు వెంకటరావు చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ, ఎన్ఆర్‌టీ సెంటర్‌లో మానవహారం సోమవారం నిర్వహించారు. గణపవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని విద్యార్థులు కలిగి ఉండాలని కోరారు. వారి చరిత్రలను జీవన విధానాన్ని అధ్యయనం చేయాలని చెప్పారు. ర్యాలీ గురుకుల పాఠ



శాల నుంచి ప్రారంభమై పాత ప్రభుత్వాసుపత్రి వరకు కొనసాగింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి, తోటకూర వెంకటనారాయణ, గల్లా సాంబశివరావు, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, తియ్యగూర యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వేర్వేరు గ్రామాల్లో నాభూమి-నాదేశం కార్యక్రమం

శావల్యాపురం: ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కనమర్లపూడి, చినకంచర్ల, శావల్యాపురం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల సారథ్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య చినకంచర్ల గ్రామం ఎంపీపీ స్కూల్లో పాల్గొని మాట్లాడుతూ నాభూమి-నాదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవరుచుకోవాలన్నారు. మన ప్రాణ ప్రతిష్ట ప్రతిజ్ఞ కార్యక్రమం అనంతరం మొక్కలు నాటారు. మన భూమి-మన దేశం శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు యాగసిరి చెన్నమ్మ, తన్నీరు భారతి, పురేటి నాగేశ్వరరావు, స్వచ్ఛ సంకల్పం మండల కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల: మండలంలోని మూడు గ్రామాల్లో నాభూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రమైన నాదెం


నాదెండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న జెడ్పీటీసీ మస్తాన్ రావు, అధికారులు, నాయకులు, విద్యార్థులు

డ్ల, గొరిజవోలు, సంకురాత్రిపాడు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించి, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటారు. జాతీయ జెండా ఆవిష్కరించారు. నాదెండ్లలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మస్తాన్‌రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ


చినకంచర్ల ఎంపీపీ స్కూల్లో మొక్కలు నాటుతున్న దృశ్యం

దేశ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. మన చుట్టూ ఉన్న సమాజం పట్ల మనం బాధ్యతగా ఉండాలన్నారు. అందరూ సమానంగా రాణిస్తున్నపుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, ఎంపీటీసీలు యల్లారావు, ఏసమ్మ, అంకమ్మ, మాజీ ఎంపీటీసీ రత్తయ్య, ఉపాధి హామీ పథకం ఏపీవో పుష్పరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా రేషన్ బియ్యం పంపిణీ

- ఎండీయూ వాహనాల ద్వారా డోర్‌డెలివరీ
- తప్పుడు కథనాన్ని ఖండించిన జిల్లా అధికారి

నరసరావుపేట: జిల్లాలో 6,36,802మంది లబ్ధిదారులకు మంజూరైన 8997.06 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంను 402ఎండీయూ మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికి పకడ్బందీగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఎస్.పద్మశ్రీ వెల్లడించారు. గడప చేరని రేషన్ అంటూ ఓ దినపత్రిక(సాక్షిలో కాదు)లో సోమవారం ప్రచురితమైన కథనాన్ని ఆమె ఖండించారు. ఖచ్చితమైన తూకం, లబ్ధిదారుల వేలిముద్రలను సేకరించి బియ్యం పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. డోర్ డెలివరీని నిత్యం అధికారులుగా మేము పరిశీలిస్తున్నామన్నారు. ఎండీయూ వాహనం ఇళ్ల వద్దకు రాకపోతే టోల్‌ఫ్రీ నంబరు 1967 ఫోన్‌చేసి ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం

- కట్టుబడివారిపాలెంలో విషాదం
- కుమార్తె అన్నప్రాశనకు వచ్చి ఒకరు...
- పెళ్లి భజంత్రీలు మోగకుండానే మరొకరు..

చిలకలూరిపేట: రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు దుర్మరణం పాలైన సంఘటన పల్నాడు జిల్లా తిమ్మాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. జిల్లాలోని చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం గ్రామానికి మోపూరు చిన్న కృష్ణారావు, గోవిందమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. తొలి సంతానమైన


రమేష్ బాబు (ఫైల్)


బాలకృష్ణ (ఫైల్)

కుమార్తె కోటేశ్వరి కాగా, ఆ తదుపరి వరుసగా రమేష్‌బాబు(31), బాలకృష్ణ (28) ఉన్నారు. రమేష్ బాబు విశాఖపట్నంలో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి రెండేళ్ల కిందట భూలక్ష్మితో వివాహం జరిగింది. వీరికి ఆరునెలల పాప మనస్విని ఉంది. పాపకు ఈనెల 11న అన్నప్రాసన కార్యక్రమం ఉండటంతో స్వగ్రామైన కట్టుబడివారిపాలెం గ్రామానికి వచ్చాడు. సోదరుడు బాలకృష్ణ నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ పరిధిలో రైల్వే గేట్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఇరువురు అన్నదమ్ములు సోమవారం విధులకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అన్న రమేష్‌బాబు విశాఖపట్నం వెళ్లేందుకు గుంటూరు రైల్వేస్టేషన్‌లో దింపేందుకు ద్విచక్రవాహనంపై ఇరువురు బయలుదేరారు. ఈ క్రమంలో యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామం వద్ద జాతీయ రహదారిపై చిలకలూరిపేట వైపు నుంచి గుంటూరు వెళుతున్న లారీ వెనుకగా ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఇరువురిపై లారీ చక్రాలు ఎక్కడంతో అన్నదమ్ములు ఇరువురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. బాలకృష్ణకు సైతం అక్కకూతురుతో నిశ్చితార్థం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో వారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఇరువురు అకాల మృత్యువాత పడటంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. కళ్లముందే ఇద్దరు కన్న కొడుకులను కోల్పోయి ఆసుపత్రి ప్రాంగణంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తండ్రి చిన్న కృష్ణారావు తీరు చూపరులను కంట తడిపెట్టించింది.







ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం

- ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి
- 34 ఫిర్యాదులు స్వీకరణ


బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యమిచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అధ్యక్షత వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారిచే 34 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వాటిలో అధిక భాగం కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నాయి. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు కృషిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందజేశారు. పట్టణానికి చెందిన ప్రవల్లికా సత్యం, రమాదేవి భోజనశాలలో ఉచిత అన్నదానం నిర్వహించారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, క్రైం అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కేవీ మహేష్, పల్లపు రాజు, బి.ఆదినారాయణ, యు.రవిచంద్ర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

గుంటూరులోని వికలాంగుల ఆఫీసులో క్లర్కు ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి నమ్మబలికి నా వద్ద నుంచి రూ.1.5 లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి చెల్లించకుండా వేధిస్తున్నాడు. నా డబ్బులు నాకు ఇప్పించి అతడిపై చర్యలు తీసుకోండి. –ఓ దివ్యాంగురాలు, గురజాల

అధిక కట్నం కోసం వేధిస్తున్నారు

నాకు సుమారు ఎనిమిదేళ్ల కిందట వివాహమైంది. అప్పటి నుంచి భర్త, అత్త మామలు అధిక కట్నం కోసం వేధిస్తున్నారు. ఒకసారి బలవంతంగా అబార్షన్ కూడా చేయించారు. వారి బారి నుంచి నన్ను రక్షించి న్యాయం చేయండి. –ఓ వివాహిత, పిడుగురాళ్ల

జిల్లాలో 14 వార్డులకు మాత్రమే ఎన్నికలు

నరసరావుపేట: జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలోని 14 వార్డులకు ఈనెల 19న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి సోమవారం వెల్లడించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో వివరాలను వెల్లడించారు. జిల్లాలో రొంపిచర్ల మండలంలోని రామిరెడ్డిపాలెం, క్రోసూరు మండలంలోని గరికపాడు గ్రామాలకు సర్పంచు పదవులకు ఎన్నికలు నిర్వహించందుకు నోటిఫికేషన్ విడుదల చేయగా ఆ రెండు పంచాయతీలకు ఏకగ్రీవమయ్యాయన్నారు. 20 మండలాల పరిధిలోని 48 వార్డుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కాగా 34 వార్డులు ఏకగ్రీవమయ్యాయన్నారు. మిగిలిన 14 వార్డులకు ఇద్దరేసి చొప్పున 29మంది పోటీపడుతుండగా అందులో పెదకూరపాడులోని వార్డుకు ముగ్గురు పోటీపడుతున్నారని వెల్లడించారు.













గుంటూరు, పశ్చిమ గోదావరి మ్యాచ్ ప్రారంభం

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కె ఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అండర్–16 బాలుర సెంట్రల్ జోన్ 3 రోజుల టెస్ట్ మ్యాచ్‌లో భాగంగా సోమవారం గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లా జట్ల మధ్య రెండవ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు 128 పరుగులకు ఆలౌట్ అయింది. గుంటూరుజిల్లా జట్టు బౌలర్ వి.పి.ఎస్.రెడ్డి 6 వికెట్లు సాధించి పశ్చిమ గోదావరి జట్టు పతనాన్ని శాసించాడు.షేక్.అజీజ్‌కు 2 వికెట్లు లభించాయి. పశ్చిమ గోదావరి బ్యాట్స్‌మెన్‌లు ప్రణీత్ పవన్ 38, రణదీప్ 24 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసింది. జట్టులోని తరుణ్ 48 పరుగులు చేయగా, కెప్టెన్ దేవ్ ప్రమోద్ 41 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. పశ్చిమ గోదావరి బౌలర్ వైభవ్‌కు 2 వికెట్లు దక్కాయి. మంగళవారం రెండవరోజు ఆట కొనసాగనుంది. మ్యాచ్‌ను ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు కె.వి.పురుషోత్తమ రావు, గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు పర్యవేక్షించారు.





